www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
12 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



5

## రామచంద్రాపురంలో అట్టహాసంగా బిఆర్ఎస్ రోడ్ షో



కులవృత్తుల అభివృద్ధికి తోడ్పాటునందించిన

### ఏకైక పార్టీ బిఆర్ఎస్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ రజక సంఘం నాయకులు సింగారం మల్లేష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్

2

## కారు గుర్తుకే ఓటేద్దాం

# బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు

- అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం
- మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు

2





### శేరిలింగంపల్లి లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- శేరిలింగంపల్లి లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
- హస్తం గుర్తికే ఓటుకు వేయండి
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్

2



## ప్రజల్లోకి వెళ్ళండి..

# రెండు పార్టీల మోసాన్ని వివరించండి

**నా కోసం 19 రోజులు కష్ట పడండి..మీ భవిష్యత్తు నా బాధ్యత**

- బీఎస్పీ పటాన్ చెరు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో బీఎస్పీ కార్యవర్గ సమావేశం
- మద్దతు తెలిపిన సిద్దిపేట బీఎస్పి అభ్యర్థి చక్రధర్ గౌడ్
- ఐనోలు, మధారం, వివిధ గ్రామాల నుండి బీఎస్పీలో భారీ చేరికలు

**పటాన్ చెరు-విశాలభారతి :** మనల్ని మోసం చేసిన రెండు పార్టీల కుతంత్రాలను ప్రజలకి వివరించాలని పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం పటాన్ చెరు చిట్కుల్ గ్రామంలో బిఎస్పీ ముఖ్య కార్యకర్తలు, కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పార్టీలు మనల్ని మోసం చేశాయని, ఎవరు అధైర్య పడవద్దని పార్టీలు మోసం చేసిన ప్రజలంతా మనవైపే ఉన్నారని చెప్పారు. ఎన్నికలలో మనం విజయ డాంకా మోగించడం ఖాయమని భరోసా ఇచ్చారు. నా కోసం 19 రోజులు మీ పూర్తి సమయాన్ని కేటాయించి విస్తృతంగా ప్రజల్లోకి మన

..మిగతా | 3 | లో



### హామీలు మరిచిన కెసిఆర్ ని మల్లారెడ్డిని తరిమికొట్టాలి

- మేడ్చల్లో కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ప్రచారం
- తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ ఎన్నికల ప్రచార జోరు పెంచారు. ఇందులో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో వజ్రేష్ యాదవ్ స్థానిక కౌన్సిలర్ భవాని రాఘవేందర్ ఆధ్వర్యంలో రోడ్షో లో పాల్గొని ప్రచారం చేశారు. ముందుగా స్థానిక కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ భారీ ర్యాలీతో వెళ్లి స్వాగతం పలికారు అలాగే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను, స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి చేసిన అవినీతిని ప్రజలకు తెలిపారు. డబుల్ బెడ్రూంలు నిరుద్యోగ భృతి, బీసీ బందు ఇతర ఇతర హామీలు ఇచ్చి వాటిని అమలు పరచకుండా ప్రజలను మోసం చేశారని వజ్రెష్ మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో అటు కేసీఆర్ను, మేడ్చల్లో మల్లారెడ్డిని ప్రజలు తమ తీర్పుతో తరిమికొట్టాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటులను కచ్చితంగా అమలు చేస్తామని తెలియజేసారు.



### అభివృద్ధి ప్రదాతను గెలిపిద్దాం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

3



## ఆపిల్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన

# ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కే ఎల్ యూనివర్సిటీ బోరంపేట క్యాంపస్ లో ఆపిల్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావ్ ప్రారంభించారు.ఐ. టి. ఉద్యోగాల కల్పన, ఐ. టీ పరిశ్రమల ఏర్పాటులో హైదరాబాద్ నగరం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి టి. హరీష్ రావు స్పష్టం చేశారు. కే ఎల్ యూనివర్సిటీ

..మిగతా | 3 | లో



# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- **ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు**
- **అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం**
- **మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి**
- **ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరేకాపూడి గాంధీతో కలిసి శివాజీ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ, సిటిజన్ కాలనీ, వెంకటాద్రి నగర్,ఇందిరా నగర్, కాలనీలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం ,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కెసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు. ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని ,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# కులవృత్తుల అభివృద్ధికి తోడ్పాటునందించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ రజక సంఘం నాయకులు సింగారం మల్లేష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రజక సంఘం ముఖ్య నాయకులు 150 మంది కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కేపి వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారిని ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి కృషి చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని రజకులలకు 250 యూనిట్ల ఉచిత కరెంట్, దోబీఘాట్ ల నిర్మాణం, బీసీ బందు ద్వారా లక్ష రూపాయల రుణం అందజేయడం జరిగిందన్నారు. మన శ్రేయస్సు కోసం ఆలోచించే నాయకుడు సీఎం కేసీఆర్ అని, మన బాబుని కోరుకునే సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బి ఆర్ ఎస్ పార్టీకి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బాలయ్య, శంకర్, వెంకటయ్య, పురుషోత్తం, సాయిబాబా, యాదగిరి, విటల్,వెంకటేష్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, చంటి, నరసయ్య, చందు, శ్రీనివాస్, నాగేష్ పాల్గొన్నారు.





# శేరిలింగంపల్లి లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- **హస్తం గుర్తికే ఓటుకు వేయండి**
- **శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు సంపూర్ణ మద్దతు పెరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల పరిధిలో లక్ష్మి విహార్ ఫేస్ 2 లో కమ్యూనిటీ సభ్యులతో సమావేశం అయ్యారు.ఈ సదర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని గుర్తు చేశారు.ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రదాతను గెలిపిద్దాం'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు పరిధిలోని గంగిరెడ్డి కాలనీ, సూర్యసాయినగర్ కాలనీ, జనచైతన్యకాలనీ, శ్రీశ్రీనగర్ కాలనీ, శ్రీరాంనగర్ కాలనీలో స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీరాంనగర్ కాలనీలోని రామాలయంలో ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత కిషన్‌రెడ్డి అని కొనియాడారు. కిషన్‌రెడ్డి చొరవతోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీగా మారిందని, అప్పటి నుంచే ఈ ప్రాంతం అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. అలాగే నియోజకవర్గంలో అనేక ఐటీ కంపెనీలు తెచ్చిన ఘనత కిషన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. త్వరలోనే ఎలిమినేడులో ఫాక్స్‌కాన్ కంపెనీ ఏర్పాటు కాబోతోందన్నారు. ఈ కంపెనీలో సుమారు 50వేల మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించే అవకాశముందన్నారు. ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసేవారికే ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దొంగకు తాళం ఇచ్చినట్టేనని, తోపుడు బండ్ల దగ్గర కూడా వసూళ్లకు పాల్పడతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, సీనియర్ నాయకులు చెవుల నరేందర్, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ వెంకటరెడ్డి, మేతరి శంకర్, జొన్నాడ రాంరెడ్డి, శ్రవణ్‌రెడ్డి, కొత్తకుర్మ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





# మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ 25వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.స్థానిక నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించిన ఆయన,కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లోకి వెళ్ళండి..రెండు పార్టీల మోసాన్ని వివరించండి

- నా కోసం 19 రోజులు కష్ట పడండి.. మీ భవిష్యత్తు నా బాధ్యత
- బీఎస్పీ పటాన్ చెరు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో బీఎస్పీ కార్యవర్గ సమావేశం
- మద్దతు తెలిపిన సిద్దిపేట బీఎస్పి అభ్యర్థి చక్రధర్ గౌడ్
- ఐనోలు, మధారం, వివిధ గ్రామాల నుండి బీఎస్పీలో భారీ చేరికలు

**పటాన్ చెరువిశాలభారతి :** మనల్ని మోసం చేసిన రెండు పార్టీల కుతంత్రాలను ప్రజలకి వివరించాలని పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం పటాన్ చెరు చిట్కుల్ గ్రామంలో బిఎస్పీ ముఖ్య కార్యకర్తలు, కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పార్టీలు మనల్ని మోసం చేశాయని, ఎవరు అధైర్య పడవద్దని పార్టీలు మోసం చేసిన ప్రజలంతా మనవైపే ఉన్నారని చెప్పారు. ఎన్నికలలో మనం విజయ డంకా మోగించడం ఖాయమని భరోసా ఇచ్చారు. నా కోసం 19 రోజులు మీ పూర్తి సమయాన్ని కేటాయించి విస్తృతంగా ప్రజల్లోకి మన ఆత్మ గౌరవ నినాదాన్ని, బహుజన వాదాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. 19 రోజులు మీరు కేటాయించి గెలిపిస్తే మీ భవిష్యత్తుకు పూచి నాదే అని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడి వలె పని చేసి గెలిపించాలని కోరారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ పోరాటానికి తాము అండగా ఉంటామని పలువురు బీఎస్పీ లో చేరారు. నీలం మధుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఐనోల్, మాధారం గ్రామలు, వివిధ గ్రామాల నుండి పలు పార్టీలకి చెందిన సుమారు 100 మంది బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నీలం మధు ముదిరాజ్ బీఎస్పీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగుల జీవితాలలో వెలుగులు నింపడానికి పోరాటం చేస్తున్న నీలం మధును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆపిల్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు

కుత్బుల్లాపూర్, విశాలభారతి: మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కే ఎల్ యూనివర్సిటీ బోరంపేట క్యాంపస్ లో ఆపిల్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావ్ ప్రారంభించారు.ఐ. టి. ఉద్యోగాల కల్పన, ఐ. టీ పరిశ్రమల ఏర్పాటులో హైదరాబాద్ నగరం దేశంలోనే ప్రధమ స్థానంలో ఉందని రాష్ట్ర ఆర్ధికశాఖ మంత్రి టి. హరీష్‌రావు స్పష్టం చేశారు. కే ఎల్ యూనివర్సిటీ బోరంపేట క్యాంపస్ లో అత్యాధునికంగా ఏర్పాటుచేసిన ఆపిల్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని కే ఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ పార్ధసారధి వర్మ, బోరంపేట క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరరావు, తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల కాలంలో 6 లక్షల

ఐ. టి. ఉద్యోగాలను అందించగలిగామని, పారిశ్రామిక రంగంలో మరో 24 లక్షల ఉద్యోగాలను అందించామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాట్లకు కావాల్సిన అన్ని రకాల మౌళిక వసతులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తద్వారా హైదరాబాద్ నగరం అనేక రంగాల్లో దేశంలోనే ప్రధమ స్థానంలో ఉందని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉండటం గర్వించదగ్గ విషయమని అన్నారు. కే ఎల్ యూనివర్సిటీలో చదువుతున్న నలుగురు అమ్మాయిలు 50 లక్షల



రూపాయల వార్షిక ప్యాకేజీ పొందటం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను అందుబాటులోకి తెచ్చామని, వ్యవసాయ రంగంలో కూడా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని హరీష్‌రావు చెప్పారు. కే ఎల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థుల కోసం జాతీయ స్థాయిలో డిసెంబర్ నెల 15 నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించనున్న



ప్రవేశ పరీక్షలు, మెరిట్ విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ పోస్టర్ ను మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు.







# కారు గుర్తుకే ఓటేద్దాం - బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం

- **శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం**
- **ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని బికే ఎంక్లేవ్,ప్రజయ్ షెల్టర్, సాయి జ్యోతి నగర్, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శుక్రవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ,శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ ని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలనుంచి మంచి స్పందన ఉందని, మళ్లీ గాంధీకే మా మద్దతు అంటూ ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలియజేస్తున్నారన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు,మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీని మళ్లీ ఆశీర్వదించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ కోరారు. నియోజకవర్గంలో అరెకపూడి గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధినిచూసి ఇతర పార్టీలకు చెందినవారు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా వచ్చి చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారంతా పార్టీకోసం కష్టపడి పని చేయాలని,మీకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హస్తం బాటలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు

- **కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఉద్యమకారులు.**
- **కండువా కప్పి ఆహ్వానించిన మలిపెద్ది .**

**మేడిపల్లి,విశాలభారతి**: తెలంగాణ మలి దశ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమ కారులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కొండకింది సురేందర్ రెడ్డి,శేరి సవితా రెడ్డి,శేరి కరుణాకర్ రెడ్డిలు మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు బిఆర్ఏస్ పార్టీలో అడుగడుగునా అవమానాలే అని,సరైన గౌరవం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణా ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాటానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,మహిళా అధ్యక్షురాలు శ్రీలత బధ్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణ బిల్లును శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలి

**ప్రొ. గాలి వినోద్ కుమార్ డిమాండ్**



**సికింద్రాబాద్,విశాలభారతి:** దొరల తెలంగాణలో సామాజిక తెలంగాణ సాధనలో భాగంగా బీసీ ముఖ్యమంత్రి ఎంత ముఖ్యమో షెడ్యూల్ కులాల్లో వెనుకబడిన మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం షెడ్యూల్ కులాల ఉమ్మడి రిజర్వేషన్ వర్గీకరణ అంతకన్నా ముఖ్యమని డిసెంబర్లో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ఆమోదించి బిజెపి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు .తార్నాకలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగం అధికరణ 341ని సవరించి దేశవ్యాప్తంగా లేదా 371 డి సవరించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ చట్టము తేవచ్చు అని అందుకు కేంద్ర ప్రభుత్వము చిత్తశుద్ధితో కృషి చేస్తే సుదీర్ఘ కాలంగా భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న కాశ్మీర్ సమస్య పరిష్కరించబడినట్లే వర్గీకరణ సమస్య కూడా పరిష్కరించబడుతుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి వర్గీకరణ బిల్లును ఆమోదించి పార్లమెంటులో చట్టం చేయాలని ప్రొ. గాలి వినోద్ కుమార్ ప్రధానమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

# నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

**మౌలాలి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కనుకుల.రామకృష్ణ రెడ్డి**



**సికింద్రాబాద్, విశాలభారతి:** దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయించే వారు ఫైర్ సేఫ్టీ అధికారులు సూచించిన నియమాలను నిబంధనలు పాటించాలని మౌలాలి స్టేషప్ ఫైర్ ఆఫీసర్ కనుకుల.రామకృష్ణ రెడ్డి అన్నారు. అయిన నవ తెలంగాణతో మాట్లాడుతూ. అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఓయూ,లాలపెట్, లాలగూడా పరిధిలో ఇప్పటి వరకు 35 ఎన్ ఓ సి లు ,హబ్సిగూడా లో 03 దుకాణాలకు అనుమతి ఇచ్చాము అని చెప్పారు. ఇప్పటికే అన్ని పరిశీలించి అనుమతులు ఇచ్చాము అని మళ్ళీ బాణసంచా దుకాణాలు పరిశీలిస్తామని నిబంధనలు పాటించక పోతే,సమస్యాత్మక ప్రాంతాల్లో ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్ ఓ సి రద్దు చేస్తామన్నారు.షాప్ షాప్ కు మధ్య 3 మిటర్స్ దూరంగా పాటించాలని, ప్రతి షాప్ లో 2 ఫైర్ పరికరాలు,2 వాటర్ డ్రమ్స్, వాటర్ ను, ఇసుక బకెట్స్ ను ఉంచాలని సూచించారు ఇది తప్పనిసరి పరిస్థితుల్లో ఉండాలని సూచించారు. షాప్స్ లాలో ఉపయోగించే విద్యుత్ వైర్స్ ఐఎస్ఐ బ్రాండ్ నే వాడాలని, ఒకొక్క షాప్ లో 4 కు మించి ఉండరాదని గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. ఓపెన్ ల్యాండ్స్ లోనే షాప్స్ ఉంచాలని రామకృష్ణ రెడ్డి కోరారు. దీపావళి పండుగ సందర్భంగా మా సిబ్బంది ని అప్రమత్తంగా ఉంచామన్నారు.



# సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు

**ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ,**
**కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు.**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ప్రజలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుకున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరేకాపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్లోని హైదర్నగర్ గ్రామంలో గత 65 ఏండ్లుగా హైదర్ నగర్ గ్రామంలో స్థిరపడ్డ తమిళనాడు రాష్ట్రానికి చెందిన 50 కుటుంబాలు తెరాస సీనియర్ నాయకులు మురుగన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికులగా పనిచేసే తెలంగాణ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కండువా కప్పుకున్న సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీని నార్ని శ్రీనివాసరావుని తమిళ మిత్రమండలి శేఖర్ స్వామి మురుగన్ సభ్యులందరూ కలిసి శాలువాతో సన్మానించారు.బిఆర్ఎస్ లో ప్రమోద్ గౌడ్,కే.మురుగన్, కే.శేఖర్,ఎం.ధన శేఖర్,కృష్ణ కుమార్,శివకుమార్,మణికంఠ,రాజు,మగేష్, జానీ,వెంకటేష్, మొగులయ్య,సంగారెడ్డి, అంబన్న,చంద్రశేఖర్, ఎమ్.రామస్వామి,రవి,రాజ, ఏం.రాజు,అమ్రేష్,అన్నదొరై, శ్రీను పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ కి బీసీ ఐక్యవేదిక వేదిక మద్దతు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి బిజెపి పార్టీ అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ కి శనివారం బిసి ఐక్యవేదిక నాయకులు భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మసీద్ బండ కొండాపూర్ కార్యాలయంలో కలిసి వారి మద్దతను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ పూర్తి మద్దతు మీకు ఉంటుందని మీ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామచందర్, రమేష్ కుమార్ యాదవ్, సురేష్,సదానంద యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





## ఆత్మగౌరవం చంపుకొని పార్టీలో పని చెయ్యలేం

- ఏకపక్షంగా పటాన్ చెరు అభ్యర్థి ఎంపిక
- నందీశ్వర్ గౌడ్ చరిత్ర అందరికీ తెలుసు
- కష్టపడ్డ నాయకులకు కనీస మర్యాద లేదు
- పార్టీ అధిష్టానం స్పందించకపోతే రాజీనామా
- బీజేపి నేత గడీల శ్రీకాంత్ గౌడ్

**పటాన్‌చెరువిశాల భారతి:** ఆత్మగౌరవం చంపుకొని పార్టీలో కొనసాగలేమని బీజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కనీస గౌరవం లేనిది పార్టీలో కొనసాగే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. కష్టపడ్డ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం తీసుకోకుండానే ఎమ్మెల్యే అభ్యర్థిని ఖరారు చేయడం బాధాకరమన్నారు. పార్టీ అధిష్టానం స్పందించకపోతే రాజీనామా తప్పదని శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. శనివారం ఇస్నాపూర్ లో గడిల శ్రీకాంత్ గౌడ్ ఆయన అనుచరులు, బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.బిజెపి అధిష్టానం వ్యవహరిస్తున్న ఏకపక్ష నిర్ణయాల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణకు, ధర్మరక్షణకు మారుపేరుగా నిలిచిన బిజెపి సంస్కృతిని కొందరు రాష్ట్రస్థాయి నాయకులు చెడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడ్డ వారికి అవకాశాలు ఇస్తామని చెప్పే బిజెపిలో కొందరి నాయకుల ఒంటెద్దు పోకడ వల్ల, వారు అవలంబిస్తున్న విధానాల వల్ల నిజమైన నాయకులకు కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని విమర్శించారు. కనీసం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తీసుకోకుండానే అడుగులకు మడుగులొత్తే నాయకుడికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని ఘాటుగా విమర్షించారు. పటాన్ చెరు నియోజకవర్గం నుంచి 15 మంది ఆశావాహులు ఉంటే కనీసం మిగిలిన వారి అభిప్రాయాలు తీసుకోకుండానే ఏకపక్షంగా అభ్యర్థిని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి సిద్ధాంతాలకు విరుద్ధంగా, పార్టీ క్రమశిక్షణకు తిలోదకాలు ఇస్తూ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా పరుష పదజాలంతో దుర్భాషలాడడం సరికాదన్నారు. ఈ విషయంపై పార్టీ రాష్ట్ర అధినాయకత్వానికి రుజువులతో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని చెప్పారు. సమావేశంలో నియోజకవర్గ బిజెపి కార్యకర్తలు, నాయకులు, యువత పాల్గొన్నారు







## కంటోన్మెంట్ బిజెపిలో సంతృప్తి

- రెబల్గా నామినేషన్ వేసిన రజిని
- అసంతృప్తిలో స్థానిక నేతలు, శ్రీ గణేష్ కు సహకరించాం

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ,విశాలభారతి:** కంటోన్మెంట్ బోర్డులో సీనియర్ నాయకురాలు రజిని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం పాటు పార్టీ కోసం పని చేసిన తనకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. బిజెపి పార్టీ టికెట్ను అనూహ్యంగా, అర్ధరాత్రి పార్టీలో సభ్యత్వం లేని అభ్యర్థికి కేటాయించడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ తనకు అన్యాయం చేసిందని రాష్ట్ర నాయకులు మొండి చేయి చూపారని చెప్పేసి ఆమె ఆరోపించారు. అర్ధరాత్రి కంటోన్మెంట్ బిజెపి రాజకీయాల్లో అనూహ్య మార్పు చోటు చేసుకోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 35 ఏళ్లుగా కష్టపడి పార్టీ కోసం పనిచేసిన తమకు నేతలు తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊసరవెల్లి లాగా రాత్రికి రాత్రి పార్టీ కండువాలు మార్చిన ఆ నేతకు ఏ విధంగా టికెట్ ఇస్తారని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు? పార్టీ సిద్ధాంతాలకు లోబడి, పార్టీ క్యాడర్ను కాపాడుకుంటూ ప్రజల్లో నిలిచిన తమకు ఇంతటి పరా భావం ఎదురవడం, ఏం చేయాలో తెలియక కుమిలి పోయారు. చేసేదేమి లేక బిజెపి రెబల్గా నామినేషన్ దాఖలు చేసి నేరుగా పార్టీ కార్యాలను చేరుకొని అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిలదీసేందుకు ప్రయత్నం చేయగా ఫలితంలేదు. దీంతో బిజెపి రెబల్గానే ఎన్నికల్లో పోటీ నిలుస్తాని రజిని స్పష్టం చేశారు.. నియోజకవర్గంలో కొందరు ఒకటో వార్డ్ కు చెందిన నేతలు కూడా.. భరిలో నిలిచిన అభ్యర్థి శ్రీ గణేష్ కు మేము సహకరించము అని చెప్పి స్పష్టం చేశారు. ఇంతటి ఘోరాన్ని, ఈ పాపాన్ని మా కన్నులతో మేం చూడలేము అని చేశారు.కొందరు నాయకులు కావాలని చెప్పి ఇంతటి దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. అయినా పార్టీ పైన అభిమానంతో పార్టీలో కొనసాగుతాము తప్ప ఈ ఎన్నికల్లో భరీలో ఉన్న అభ్యర్థికి మాత్రం సహకరించేది లేదని తేల్చి చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు నాయకులు కుమార్,శంకర్ పాల్గొన్నారు.





## రామచంద్రాపురంలో అట్టహాసంగా బిఆర్ఎస్ రోడ్ షో

### హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి



**పటాన్ చెరువిశాల భారతి :** రామచంద్రాపురం డివిజన్ పరిధిలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పటన్ చెరు అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారం తెలంగాణగా తీర్చిదిద్దడంతో పాటు దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. స్థానిక కాలనీలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆలోచించి ఓటు వేయండి. అభివృద్ధిని ఆశీర్వదించండి..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు**

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ ఆలోచించి ఓటు వేసి ప్రగతికి పట్టం కట్టాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ సండే మార్కెట్ నుండి జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్, వందనపురి కాలనీ మీదుగా బాలాజీ కన్వెన్షన్ సెంటర్ వరకు మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తు వివిధ కళాకారులచే నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనలు, వేలాది మంది కార్యకర్తలతో నిర్వహించిన రోడ్ షోతో బీరంగూడలో గులాబీ సునామి సృష్టించింది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**కాలనీలలో జోరుగా ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రచారం..**

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని సమగ్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని రెయిన్ బో మెడోస్ కాలనీ, మున్సిపల్ పరిధిలోని తులసి వనంలో కాలనీలలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, కాలనీని అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యానారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మంత్రి మల్లారెడ్డికి మరో షాక్

### కాంగ్రెస్ గూటికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

**మేడ్చల్,విశాలభారతి:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మేడ్చల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కి రోజుకో షాక్ తలుగుతుంది అని అనవచ్చు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమంలో కీలక కీలకపాత్ర పోషించిన మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రస్తుతం శనివారం ఉదయం ఆయన ప్రధాన అనుచరుడైన మాజీ మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండాపురం సత్యనారాయణను మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఉదండపురం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వెన్నంటి ఉండి ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు సుధీర్ రెడ్డి గారి ఆశీస్సులతో పార్టీ కోసం ఎంతో సేవ చేశానని ప్రస్తుతం పార్టీ కోసం పనిచేసిన నువ్వు సుధీర్ రెడ్డి మనిషివేనని అంటున్నారని అందుకే అందుకే ఆ మాటలు తట్టుకోలేక నా రాజకీయ గురువు అయిన సుధీర్ రెడ్డి ఉన్న పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత లేకపోవడంతో తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారిని ప్రాధాన్యత ఇవ్వడంతో పార్టీ మారడం జరుగుతుందని అలాగే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.






# ప్రభుత్వ పథకాలు అందరికీ అందిస్తాం

**సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ**

**సనత్ నగర్,విశాలభారతి:** ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క వ్యక్తికి అందేలా చర్యలు తీసుకుంటామని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. బన్సీలాల్ పేట డివిజన్లోని ఐ డి హెచ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులకు కనీసం పించన్లు కూడా అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బన్సీలాల్ పేట లోని దళితవాడలు ఇప్పటికి ఆధునిక సౌకర్యాలకు దూరంగా ఉంటున్నాయని విమర్శించారు. పక్కనే ఉండే అపార్ట్మెంట్స్ లో సౌకర్యాలు ఉన్న, బస్తీలలో ఎందుకు వాటిని కల్పించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతోనే దళిత టీచర్లు బహుజనుల అభివృద్ధి సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ తోటే వారికి సామాజిక న్యాయం లభిస్తుందని ప్రకటించారు.గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం బస్తీలను పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్గత రోడ్లు ఇప్పటికీ ప్రధాన సమస్యగా, డ్రైనేజీ అనేది నిత్య సమస్యగా మారిందని తెలిపారు. అన్ని సమస్యలకు పరిష్కారం కాంగ్రెస్ పార్టీ గెలుపు తోని లభిస్తుందని అభయహస్తం అందించారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బన్సీలాల్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు రమేష్,నాశ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి

**చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి**



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మునిసిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డి మేడ్చల్ పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి వెలుగుల పండగ అని, చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. దీపావళి పట్టణ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని లక్ష్మి దేవి దీవెనలతో పట్టణ ప్రజలందరికీ శుభాలు, అష్ట ఐశ్వర్యాలు, కలగి పట్టణ ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. టపాసులు కాల్చేటప్పుడు తల్లి తండ్రులు పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బాణాసంచా విక్రయందారులు మునిసిపల్ సిబ్బంది సూచనలను తూచ తప్పక పాటించాలని విజ్ఞప్తి చేసారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో గర్దస్ నరేందర్



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గర్దస్ నరేందర్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. . సమర్థవంతమైన పాలన కావాలంటే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ అరాచక పాలనను అంతమొందించాలని తద్వారా బిఆర్ఎస్ పార్టీ నాయకుల కబ్జాలని అడ్డుకోవచ్చని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి

**- గుమ్మడిదల వెంకట్**



**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని రాజా బొల్లారం గ్రామంలో ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, మేడ్చల్ మండలం యూత్ ప్రెసిడెంట్ గుమ్మడిదల వెంకట్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వివరించారు. కేసీఆర్ సర్కార్ అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, పెన్షన్లు, కేసీఆర్‌కిట్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, సహకారంతో మేడ్చల్ నియోజకవర్గాన్ని మంత్రి మల్లారెడ్డి అభివృద్ధి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ నేతలు ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మొద్దని సూచించారు. మరోసారి మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

# సంక్షేమ పథకాలే పార్టీకి విజయాన్ని కట్టబెడతాయి

**కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**



**మేడ్చల్ , విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వివరించారు కేసీఆర్ సర్కార్ అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, ఆసరాపెన్షన్లు, కేసీ ఆర్‌కిట్, గృహలక్ష్మి,మైనారిటీ బందు, బి సి బందు వంటి సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, సహకారంతో మేడ్చల్ నియోజకవర్గాన్ని మంత్రి మల్లారెడ్డి అభివృద్ధి చేస్తూ మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో మేడ్చల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో,పట్టణాల్లో సి సి రోడ్లు,కుల సంఘాల భవనాలు,గుడులు,మండపాలు కట్టించారని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు. కాంగ్రెస్ నేతలు ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మొద్దని సూచించారు. మరోసారి మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ సూచించారు

# కంటోన్మెంట్ బిజెపి లో సంతృప్తి

- **రెబల్గా నామినేషన్ వేసిన రజిని**
- **అసంతృప్తిలో స్థానిక నేతలు, శ్రీ గణేష్ కు సహకరించం**

**సికింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి:** కంటోన్మెంట్ బోర్డులో సీనియర్ నాయకురాలు రజిని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం పాటు పార్టీ కోసం పని చేసిన తనకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. బిజెపి పార్టీ టికెట్ను అనూహ్యంగా, అర్ధరాత్రి పార్టీలో సభ్యత్వం లేని అభ్యర్థికి కేటాయించడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ తనకు అన్యాయం చేసిందని రాష్ట్ర నాయకులు మొండి చేయి చూపారని చెప్పేసి ఆమె ఆరోపించారు. అర్ధరాత్రి కంటోన్మెంట్ బిజెపి రాజకీయాల్లో అనూహ్య మార్పు చోటు చేసుకోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 35 ఏళ్లుగా కష్టపడి పార్టీ కోసం పనిచేసిన తమకు నేతలు తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊసరవెల్లి లాగా రాత్రికి రాత్రి పార్టీ కండువాలు మార్చిన ఆ నేతకు ఏ విధంగా టికెట్ ఇస్తారని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు? పార్టీ సిద్ధాంతాలకు లోబడి, పార్టీ క్యాడర్ను కాపాడుకుంటూ ప్రజల్లో నిలిచిన తమకు ఇంతటి పరా భావం ఎదురవడం, ఏం చేయాలో తెలియక కుమిలి పోయారు. చేసేదేమి లేక బిజెపి రెబల్గా నామినేషన్ దాఖలు చేసి నేరుగా పార్టీ కార్యాలను చేరుకొని అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిలదీసేందుకు ప్రయత్నం చేయగా ఫలితంలేదు. దీంతో బిజెపి రెబల్గానే ఎన్నికల్లో పోటీ నిలుస్తాని రజిని స్పష్టం చేశారు.. నియోజకవర్గంలో కొందరు ఒకటో వార్డ్ కు చెందిన నేతలు కూడా.. భరిలో నిలిచిన అభ్యర్థి శ్రీ గణేష్ కు మేము సహకరించము అని చెప్పి స్పష్టం చేశారు. ఇంతటి ఘోరాన్ని, ఈ పాపాన్ని మా కన్నులతో మేం చూడలేము అని చేశారు. కొందరు నాయకులు కావాలని చెప్పి ఇంతటి దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. అయినా పార్టీ పైన అభిమానంతో పార్టీలో కొనసాగుతాము తప్ప ఈ ఎన్నికల్లో భరీ లో ఉన్న అభ్యర్థికి మాత్రం సహకరించేది లేదని తేల్చి చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు నాయకులు కుమార్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తుడుం పెద్ద బాలయ్య

**బిజెపి ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి**
**గౌరారం జగన్ గౌడ్**

**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట్ గ్రామంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వార్డు సభ్యులు తుడుం పెద్ద బాలయ్య. ఈ కార్యమానికి ముఖ్య అధితులుగా హాజరైన బిజెపి పార్టీ మేడ్చల్ జిల్లాఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి సాధ్యమని తెలంగాణలో సైతం బిజెపి గెలిపించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ముదిరాజ్ మండల కార్యదర్శి మహేష్, బూత్ అధ్యక్షుడు నాగేష్, హరిప్రసాద్ గౌడ్, బిజెపి కోరుపర్తి యాదగిరి, బాలు గౌడ్, లక్ష్మీ ప్రసాద్ గౌడ్, నిఖిల్, సత్య గౌడ్, రఘు, చిన్న సతయ్య, కమ్మరి బాలరాజ్, వెంకటేష్, నర్సమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

- **నాగోల్ డివిజన్ నుంచి 500 మంది చేరిక**
- **పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్ ఎల్బీనగర్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్**

**ఎల్బీనగర్, విశాల భారతి:** నాగోల్ డివిజన్‌లోని చెరుకు చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ 'హస్తం' కండువాలు కప్ప పార్టీలోకి ఆహ్వానించారు. నాగోల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు చిరంజీవి గౌడ్, స్వతిన్ గౌడ్ మధుయాష్కీగౌడ్‌కు నాగోల్ చౌరస్తా నుంచి అట్టహాసంగా స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. భారీ ర్యాలీగా వెళ్లి ఆఫీస్ మీటింగ్‌హాల్‌లో వందలాది మందితో భారీగా చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 500 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.







# అభివృద్ధికి కేరాఫ్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

- **ఆయన చొరవతోనే ఎల్బీనగర్‌లో వెలుగులు**
- **ఈ సారి మళ్లీ గెలిపించుకుని తీరుతాం**
- **బీఆర్ఎస్ ప్రచారంలో నాగోల్ డివిజన్‌వాసులు**

**ఎల్బీనగర్, విశాల భారతి:** జీహెచ్ఎంసీ పరిధిలోని నియోజకవర్గాల్లో అభివృద్ధికి కేరాఫ్ ఎల్బీనగర్‌సుధీర్ రెడ్డి అని నాగోల్‌డివిజన్‌వాసులు నినదించారు. శనివారం బీఆర్ఎస్‌ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగోల్‌డివిజన్ పరిధిలోని విశాలాంధ్ర కాలనీ, రాఘవేంద్ర కాలనీ, లేక్ వ్యూ అపార్ట్‌మెంట్, శైలజ పురి కాలనీ, అవెన్యూ హోమ్స్, జైపూర్‌కాలనీ, సాయి నారాయణ కాలనీ(భాగ్య ఎంక్లేవ్)లో కాలనీవాసులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. జైపూర్ కాలనీలో బీఆర్ఎస్‌పార్టీ ఆఫీస్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. ఎంతో గందరగోళంగా ఎల్బీనగర్‌కాలనీలను ఇంత వరకైనా మార్చిన ఘనత సుధీర్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ సారి ఆయనను గెలిపించకుంటే .. మళ్లీ నియోజకవర్గం వెనుకబడుతుందన్నారు. నాగోల్‌డివిజన్ లో ఇంకా కొన్ని చిన్న చిన్న సమస్యలున్నా.. సుధీర్ రెడ్డి గెలిచిన తర్వాత వెంటబడి చేయించుకుంటామన్నారు. ఇతర పార్టీల లీడర్ల మాటలు వాళ్లు ఎక్కడ ఏం చేశారని నమ్ముతామన్నారు. రేపటి నుంచి స్వచ్ఛందంగా సుధీర్‌రెడ్డి తరపున ప్రచారం చేస్తామని ఆయా కాలనీల వాసులు ప్రకటించడం గమనార్హం. అనంతరం కాలనీలో ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేశ్‌గౌడ్, అనంతుల రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, ప్రమీల, శిల్ప, మైసయ్య, సీతారాములు, ఈశ్వరయ్య, యాదగిరి, శ్రీను, ఉమాదేవి, చంద్రకళ, సతీష్ యాదవ్, రమేష్, అశోక్ యాదవ్, భాస్కర్ యాదవ్, సతీష్ సీనియర్ నాయకులు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**సరూర్‌నగర్‌చెరువు సుందరీకరణకు కృషి**

సరూర్ నగర్‌చెరువు సుందరీకరణకు కృషి చేస్తానని, బోటింగ్ ఏర్పాటు చేయిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మార్నింగ్‌వాక్‌లో భాగంగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు తో కలిసి సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ లో వాకర్స్ ను కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ కమిటీ మెంబర్లు సుధీర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. పార్క్ స్వరూపం పూర్తిగా మార్చిన ఘనత సుధీర్‌రెడ్డికే దక్కుతుందని, వచ్చే ఎన్నికల్లో మా మద్దతు సుధీర్‌రెడ్డికే ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తాను రెండోసారి ఎమ్మెల్యే అయిన తర్వాత ఎల్బీనగర్‌నియోజకవర్గంలోని అన్ని పార్కుల స్వరూపం మార్చేశానన్నారు. నియోజకవర్గంలోని అన్ని పార్కుల్లో ఓపెన్‌జిమ్స్ ఏర్పాటు చేయించానన్నారు. ఎల్బీనగర్ ప్రజలు మరోసారి తనకు అవకాశం ఇస్తే.. రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిని మహేందర్ యాదవ్, రవి, భాస్కర్ గంగపుత్ర, తిలక్, సత్యం, జై శంకర్, అశోక్ పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి ఎంపిక వెనుక ఎన్ని రాజకీయాలో

- **తులాభారంలో బి ఫామ్ ఎటువైపు మొగ్గు చూపింది?**
- **టిక్కెట్ ఖరారు వెనుక స్థానిక నేతల హస్తంతో బీ ఫామ్ ఓకే**



**కంటోన్మెంట్ ,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఎంపిక కత్తి మీది సాముల మారింది.గత 20 రోజులుగా ఎవరు సరియైన అభ్యర్థి ఎవరిని బరిలోకి నింపాలి అనే తర్జనభర్జనల మధ్య రాష్ట్ర నాయకత్వం అటు కేంద్ర నాయకత్వం తలా మునకలైంది. కొద్ది రోజుల క్రితం కేంద్ర మంత్రి అమిత్ షా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్ త్రిమూర్తులతో నాలుగు విడతల్లో అభ్యర్థులను ప్రకటించి, మిగిలిన స్థానాల్లో నరాలు తెగిపోయే ఉత్కంఠలో అభ్యర్థులు ఉంటే,కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల పేర్లు ఖరారు చేయకుండా,నాకేంటి అనే మాటతో అర్ధరాత్రి చర్చలుతో గంట గంటకి మారుతున్న రాజకీయ సమీకరణాలు మారుతూ వచ్చాయి.చివరికి ఒకసారి మాజీ డిజీపి కృష్ణ ప్రసాద్ పేరు తెరమీదికి వచ్చినట్లే వచ్చి, అనూహ్యంగా అర్ధరాత్రి చర్చలు ఫలించి ఉదయం 10 గంటలకు బిజెపి అభ్యర్థిగా శ్రీ గణేష్ నారాయణ్ పేరు వెలుగులోకి రావడం కొసమెరుపు . స్థానిక బోర్డు మాజీ నేతలు, పలు కీలకమైన బిజెపి నేతలకు పెద్ద మొత్తంలో కానుకలు చేతులు మారినట్లు విశ్వసనీయ సమాచారం.గత రెండు మూడు నెలల నుంచి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఒకరంటే ఒకరికి పడని బిజెపి నేతలకు కొద్ది క్రితం కాంగ్రెస్ కండువా కప్పుకున్న శ్రీ గణేష్ ఎవరు ఊహించని రీతిలో అర్ధరాత్రి చర్చలు కుదరడంతో ఉదయం 10 గంటలకి ప్రచార మాధ్యమాల్లో ఆయన పేరు తెరమీదికి రావడంతో పార్టీ సీనియర్ నాయకులు ఒకసారి గా ఆశ్చర్యానికి గురయ్యారు. ఎప్పుడూ ఒకే వేదిక మీద కలవని నేతలందరూ నా శుక్రవారం నామినేషన్ చివరి రోజు సందర్భంగా వివిధ వార్డుల నుంచి కళాకారులతో డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా జై బిజెపి జై జై మోడీ అంటూ నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన శ్రీ గణేష్‌కు మద్దతుగా ర్యాలీగా వచ్చారు.

**శ్రీ గణేష్ రాజకీయ చరిత్ర**

శ్రీ గణేష్ నారాయన్ రాజకీయ గురువు రాజకీయ గురువు డాక్టర్ గీతారెడ్డి. 2014లో కంటోన్మెంట్ నియోజకవర్గము నుండి టికెట్ ఆశించిన ఆయన, ఏఐసీసీ నుంచి తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఓయూ జెఎసి గజ్జలకాంతం కు సీటు కేటాయించడంతో , శ్రీ గణేష్ కు బంధం తప్పలేదు. 2014 నుండి 2017 వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న శ్రీ గణేష్, 2018 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి తన రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకునేందుకు కాంగ్రెస్ మెట్ల ఎక్కిన కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. ఆనాటి కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి స్వయంగా ఆయన కార్యాలయంకు చేరుకొని పార్టీలోకి రావాలని ఆహ్వానించి, టికెట్ ఇవ్వకుండా అవమానించారని శ్రీ గణేష్ వాపోయాడు. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి కంటోన్మెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమిని చవి చూశాడు. 2018 నుండి 2020 వరకు రాజకీయాలకు దూరంగా ఉండి అజ్ఞాతవాసం అనుభవించి, 2021 లో బిఆర్ఎస్ నేత మర్రి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించడంతో బీఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. గత రెండేళ్లుగా సామాజిక సేవ చేస్తూ ప్రజలను చైతన్యపరిచి,పేద నిరుపేదలకు అండగా నిలుస్తూపలు సామాజిక కార్యక్రమాలు చేస్తు, ప్రజల మధ్య ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో ఎమ్మెల్యే సాయన్న హఠాత్ మరణంతో మళ్లీ తెర మీదికి వచ్చి తన రాజకీయ భవిష్యత్తును వెతుక్కున్నారు. గత తొమ్మిది నెలలుగా కంటోన్మెంట్ నియోజకవర్గం బారాస నేతగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల తో పాటు తన వ్యక్తిగత నిధులతో ప్రజలకు అండగా నిలుస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాడు. చివరికి 2023 ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆ పార్టీ నుండి టికెట్టు ఆశించి భంగపడి, తిరిగి మళ్లీ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాడు. హస్తం గూటిలో చేరి, అస్తవ్యస్తంగా ఉందని తెలుసుకుని, మొన్న అర్ధరాత్రి కమలం బాసులతో చీకటి ఒప్పందాలు వేసుకొని అందర్నీ ఆశ్చర్యపరుస్తూ తెర మీదికి వచ్చాడు. తెర మీదికి వచ్చి రాగానే నామినేషన్ దాఖలు చేసేందుకు కంటోన్మెంట్ బోర్డ్ కు చేరుకున్నారు, అలాగే కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ మెంబర్ రామకృష్ణ బిజెపి కార్యాలయం నుండి బీఫామ్ తీసుకువచ్చి విద్యార్థి శ్రీ గణేష్‌కు అందజేసి నామినేషన్ దాఖలు చేయడం విశేషం. నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న శ్రీ గణేష్ బయటికి రాగానే, స్థానిక నేతలు కార్యకర్తలు బాధ్యులు భజంత్రీలతో స్వాగతం పలికి ఆనందోత్సవాల మధ్య ఊరేగారు.